# అమ్మను కొల్చిన దక్కని దేమిటి

*రాగం : సింహేంద్రమధ్యమ* *తాళం :ఆది*

*పల్లవి :* అమ్మను కొల్చిన దక్కని దేమిటి
దుర్గను కొల్చిన దక్కని దేమిటి

*చరణం:*

1. దేవీపరుడౌ ధర్మధ్వజునకు
చక్కని సంతతి దక్కగలేదా
దేవీ యాగము చేసిన ఇంద్రున
కక్షయ సంపద లబ్బగలేదా

2. దేవిని కొల్చిన దుర్వాసునునకు
కమ్మని కైతలు కలుగగ లేదా
అంబిక కృపచే దైవత గురునకు
అద్భుత కీర్తియు అలవడలేదా

3. శంకర యతివరు ప్రార్థన మేరకు
బంగరు వర్షము కురియగలేదా
సర్వాత్మికయౌ చండిక మునులకు
సచిదానందము లిడలేదా?